09-01-2021 ఉదయము : మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనము

" మధురమైన పిల్లలూ -బేహద్ తండ్రిని స్మృతి చేయాలి - ఇది గుప్త విషయము. స్మృతి ద్వారా స్మృతి లభిస్తుంది, ఎవరు స్మృతి చేయరో, వారిని తండ్రి మాత్రము ఎలా స్మృతి చేస్తారు. "

ప్రశ్న :- కల్పమంతటిలో ఎప్పుడూ చదివించని ఏ చదువును సంగమయుగంలో పిల్లలైన మీరు చదువుతున్నారు?

జవాబు :- జీవించి ఉండగానే శరీరము నుండి భిన్నంగా అయ్యే, అనగా శవముగా అయ్యే చదువును ఇప్పుడు చదువుతారు. ఎందుకంటే మీరు కర్మాతీతులుగా అవ్వాలి. కాని శరీరంలో ఉన్నంత వరకు తప్పకుండా కర్మలు చేసేతీరాలి. మనసు కూడా శరీరము లేనప్పుడే నిష్క్రియగా అవుతుంది. కనుక మన్‌జీతులు జగజ్జీతులని భావించడం కాదు, మాయాజీతులే జగత్‌జీతులుగా అవుతారు.

ఓంశాంతి. తండ్రి కూర్చుని పిల్లలకు అర్థము చేయిస్తున్నారు ఎందుకంటే తెలివిహీనులకే చదివించబడ్తుందని పిల్లలు అర్థము చేసుకున్నారు. ఇప్పుడు అనంతమైన తండ్రి అయిన సర్వ శ్రేష్ఠమైన భగవంతుడు వచ్చి ఎవరిని చదివిస్తూ ఉండవచ్చు? తప్పకుండా ఒకప్పుడు సర్వ శ్రేష్ఠులుగా ఉండి పూర్తి బుద్ధిహీనులుగా అయిపోయి ఉంటారు. అందుకే వినాశకాలే విపరీత బుద్ధి అని అంటారు. విపరీత బుద్ధిగా ఎలా అయ్యారు? 84 లక్షల యోనులని వ్రాసి ఉన్నారు కదా. కావున తండ్రిని కూడా 84 లక్షల జన్మలలో తీసుకొచ్చారు. పరమాత్మ కుక్క, పిల్లి, జీవజంతువులన్నిటిలో ఉన్నారని చెప్తూ ఉంటారని పిల్లలకు అర్థము చేయించబడ్తుంది.ఇది సెకండు నెంబరుపాయింటుగా చెప్పవలసి ఉంటుంది. ఎవరైనా కొత్తవారు వచ్చినప్పుడు మొట్టమొదట వారికి హద్దు, బేహద్ తండ్రుల పరిచయమును ఇవ్వాలి. వారు అనంతమైన పెద్ద తండ్రి, వీరు హద్దులోని చిన్న తండ్రి. అనంతమైన తండ్రి అంటేనే అనంతమైన ఆత్మల తండ్రి. ఆ హద్దు తండ్రి జీవాత్మకు తండ్రి. వారు సర్వాత్మల తండ్రి. ఈ జ్ఞానాన్ని అందరూ ఏకరసంగా ధారణ చేయలేరు. కొందరు ఒక్క శాతము ధారణ చేస్తే, కొందరు 95 శాతము ధారణ చేస్తారు. ఇది అర్థము చేసుకునే విషయము. సూర్యవంశము ఉంటుంది కదా. అందులో రాజా, రాణి, తథా ప్రజా. ఇది బుద్ధిలోకి వస్తుందికదా. ప్రజలలో అన్ని రకాల మనుష్యులుఉంటారు. ప్రజలంటే ప్రజలు. తండ్రే అర్థం చేయిస్తున్నారు - " ఇది చదువు, తమ-తమ బుద్ధి అనుసారము ప్రతి ఒక్కరు చదువుతారు. ప్రతి ఒక్కరికీ తమ-తమ పాత్ర లభించి ఉంది. కల్పక్రితము ఎవరుఎంత చదువును ధారణ చేశారో, ఇప్పుడు కూడా అంతే ధారణ చేస్తారు. చదువు ఎప్పుడూ దాగదు. చదువు అనుసారంగానే పదవి లభిస్తుంది." తండ్రి అర్థం

చేయించారు - ‘ పోను పోను పరీక్షలు ఉండనే ఉంటాయి. పరీక్ష వ్రాయకుండా పై తరగతికి బదిలీ అవ్వరు. చివరిలో అంతా తెలుస్తుంది. ఇప్పుడు కూడా మీరు, మేము ఏ పదవికి యోగ్యులమో తెలుసుకోగలరు. భలే సిగ్గు వలన అందరితోపాటు చేతులు ఎత్తేస్తారు. మేమెలా అవ్వగలమని కూడా మనసులో అనిపిస్తూ ఉంటుంది. అయినా చేతులెత్తుతారు. అర్థము చేసుకొని కూడా చేతులు ఎత్తడం, ఇది అజ్ఞానమే కదా! ఎంత అజ్ఞానముంది. తండ్రికి వెంటనే తెలిసిపోతుంది. వీరి కంటే ఆ విద్యార్థులలో కొద్దిగానైనా తెలివి ఉంటుంది, మేము స్కాలర్‌షిప్ తీసుకునేందుకు యోగ్యముగా లేము, పాస్ అవ్వలేము అని వారికి అర్థమవుతుంది. దీని కంటే అజ్ఞానులే మేలుగా ఉన్నారుఎందుకంటే టీచరు చదివించేదానిలో మేము ఎన్ని మార్కులు తీసుకోగలమని వారు అర్థము చేసుకుంటారు. మేము గౌరవపూర్వకంగా పాస్ అవుతామని వారు చెప్పరు. ఇక్కడ అంత బుద్ధి కూడా లేదని అర్థమవుతుంది. దేహాభిమానము చాలా ఉంది. ఈ లక్ష్మీనారాయణులుగా అవ్వాలనుకునే వారి నడవడికలు చాలా బాగుండాలి. కొందరిది ‘ వినాశకాలే విపరీత బుద్ధి ’గా ఉంది. ఎందుకంటే నియమానుసారము బాబాతో ప్రీతి లేదు, అప్పుడువారి గతి ఏమవుతుంది? శ్రేష్ఠ పదవిని పొందలేరు.

తండ్రి కూర్చొని పిల్లలైన మీకు - ‘ వినాశకాలే విపరీత బుద్ధి ’ అర్థమేమిటో తెలియజేస్తున్నారు. పిల్లలే పూర్తిగా అర్థము చేసుకోకుంటే ఇతరులేం అర్థము చేసుకోగలరు? మేము శివబాబా పిల్లలమని భావించేవారు కూడా పూర్తిగా అర్థము చేసుకోరు. తండ్రిని స్మృతి చేయడం - ఇది గుప్తమైన విషయము. చదువు గుప్తము కాదు కదా. చదువులో నెంబరువారుగా ఉన్నారు. అందరూ ఒకేలా చదవరు. వీరింకా పసి బిడ్డలే అని తండ్రి అనుకుంటారు. ఇలాంటి బేహద్ తండ్రిని మూడు మూడు, నాలుగు నాలుగు నెలలు స్మృతి కూడా చేయరు. వీరు స్మృతి చేస్తున్నారని ఎలా తెలియాలి? వారి నుండి లేఖ(జాబు) వచ్చునంత వరకు స్మృతి చేస్తున్నారని అనిపించదు. ఫలానా ఫలానా ఆత్మిక సర్వీసు చేస్తున్నామని కూడా అందులో వ్రాయాలి. ఋజువకావాలి కదా! కొందరుదేహాభిమానులు సేవా చేయరు. స్మృతి కూడా చేయరు. కొందరు పిల్లలు బాబా, ఫలానా - ఫలానావారు వచ్చారు, వారికి ఇలా ఇలా అర్థం చేయించాను అని వ్రాస్తారు. అప్పుడు ఈ పిల్లలు బ్రతికే ఉన్నారని బాబా అర్థము చేసుకుంటారు. పిల్లలు సర్వీస్ సమాచారాన్ని సరిగ్గా ఇస్తారు. కొందరు 3-4 నెలలైనా జాబు వ్రాయరు. ఏ సమాచారము లేకుంటే చనిపోయి ఉంటారు లేక జబ్బుపడి ఉండవచ్చునని భావిస్తారు. జబ్బుపడినవారు వ్రాయలేరు. మా ఆరోగ్యం బాగుండలేదు అందుకే జాబు వ్రాయలేదని కూడా కొంతమంది వ్రాస్తారు. కొందరు సమాచారమే తెలుపరు. జబ్బు కూడా ఉండదు. దేహాభిమానము వలన వ్రాయరు. మరి బాబా కూడా ఎవరిని స్మృతి చేస్తారు? స్మృతి ద్వారా స్మృతి లభిస్తుంది. కాని

దేహాభిమాన ములో ఉన్నారు. తండ్రి వచ్చి అర్థం చేయిస్తున్నారు - నన్ను సర్వవ్యాపి అని చెప్పి 84 లక్షల కంటే ఎక్కువ యోనులలోకి తీసుకెళ్తారు. మనుష్యులది రాతిబుద్ధి అని అంటున్నారు. భగవంతుడు రాళ్ళు, రప్పలలో కూడా ఉన్నారని అంటారు. ఇవి బేహద్ తిట్లు కదా! అందుకే నన్ను చాలా గ్లాని చేస్తారని తండ్రి అంటారు. ఇప్పుడు మీరునెంబరువారుగా అర్థము చేసుకున్నారు. మీరు వస్తే మేము సమర్పణైపోతామని, మిమ్ములను వారసునిగా చేసుకుంటామని భక్తిమార్గములో పాడ్తారు. అలా అన్నవారు రాయి-రప్పలలో ఉన్నారని చాలా గ్లాని చేస్తారు. అందుకే తండ్రి యదా యదాహి...... అని అంటారు. ఇప్పుడు మీకు తండ్రిని గురించి తెలుసు కనుక వారిని ఎంతగా మహిమ చేస్తారు. కొందరు మహిమ ఏమిటి, స్మృతి చేసి రెండు అక్షరాలు కూడా వ్రాయరు. దేహాభిమానులుగా అవుతారు. మనకు తండ్రి లభించారని, వారు మనలను చదివిస్తున్నారని పిల్లలైన మీరు అర్థము చేసుకున్నారు. భగవానువాచ కదా! నేను మీకు రాజయోగాన్ని నేర్పిస్తాను. విశ్వరాజ్యాన్ని పొందేందుకు రాజయోగాన్ని నేర్పిస్తాను. మనము విశ్వచక్రవర్తి పదవిని తీసుకునేందుకు బేహద్ తండ్రి వద్ద చదువుకుంటున్నామనే నషా ఉంటే అపారమైన సంతోషము కలుగు తుంది. భలే గీతను కూడా చదవుతారు, కాని ఒక సాధరణ పుస్తకాన్ని చదివినట్లు



చదువుతారు. కృష్ణ భగవానువాచ - 'రాజయోగము నేర్పిస్తానని' చదువుతారు, అంతే. ఇంత బుద్ధియోగము గాని లేక సంతోషము గాని ఉండదు. గీతను చదివివినిపించేవారికి ఇంత సంతోషము ఉండదు. గీతను చదవడం పూర్తి చేసి, పనులలోకి వెళ్ళిపోతారు. మీకైతే అనంతమైన తండ్రి చదివిస్తున్నారని ఇప్పుడు మీ బుద్ధిలో ఉంది. మమ్ములను చదివించేది భగవంతుడని ఇంకెవ్వరి బుద్ధిలోనూ ఉండదు. కనుక ఎవరు వచ్చినా మొదటవారికి ఇద్దరు తండ్రులను గురించి అర్థము చేయించాలి. భారతదేశముస్వర్గంగా ఉండేది కదా! ఇప్పుడది నరకంగా ఉందని చెప్పండి. మేము సత్యయుగంలోనూఉన్నాము,

కలియుగములోనూ ఉన్నామని ఎవ్వరూ అనలేరు. ఎవరికైనా దు:ఖము కలిగితే వారు నరకంలో ఉన్నామని, సుఖము లభిస్తే స్వర్గంలో ఉన్నామని భావిస్తారు. చాలా మంది దు:ఖములో ఉన్నవారు నరకంలో ఉన్నారని మేము చాలా సుఖంలో ఉన్నామని, మాకు మహళ్లు, వాహనాలు అన్నీ ఉన్నాయని అంటూ ఉంటారు. వారు చాలా బాహ్య సుఖాన్ని చూస్తారు కదా. సత్యయుగంలోనిసుఖము ఇక్కడ ఉండదని మీకు తెలుసు. బంగారు యుగాన్ని ఇనుప యుగమని అన్నా లేక ఇనుప యుగాన్ని బంగారు యుగమని అన్నా ఒకటేనని అనుకోరాదు. అలా అనుకునేవారిని కూడా అజ్ఞానులని అంటారు. కావున మొట్ట మొదట తండ్రి గురించి(థియరీని) తెలపాలి. తండ్రే తన పరిచయమునిస్తారు. ఇతరు లెవ్వరికీ తెలియదు. పరమాత్మ సర్వవ్యాపి అని అంటారు. ఆత్మ - పరమాత్మల రూపము ఒక్కటేనని మీరు చిత్రాలలో చూపిస్తారు. వారు కూడా ఆత్మనే కాని వారిని పరమాత్మ అని అంటారు. పరమ-ఆత్మ అని అంటారు. “నేను ఎలా వస్తాను” అని తండ్రి కూర్చుని అర్థం చేయిస్తున్నారు. ఆత్మలన్నీ అక్కడ పరంధామంలో ఉంటాయి. ఈ విషయాలు వెలుపలి వారెవ్వరూ అర్థము చేసుకోలేరు. భాష కూడా చాలా సహజమైనదే. గీతలో శ్రీకృష్ణుని పేరు వేసేశారు. ఇప్పుడు కృష్ణుడు గీతను వినిపించడు. నన్ను ఒక్కరినే స్మృతి చేయమని అతడు అందరికీ చెప్పలేడు. దేహధారుల స్మృతి ద్వారా పాపాలు నశించవు. కృష్ణభగవానువాచ - దేహ సర్వ సంబంధాలను త్యాగము చేసి నన్ను ఒక్కరినే స్మృతి చేయండి. కాని దేహ సంబంధాలు కృష్ణునికి కూడా ఉన్నాయి కదా. అంతేకాక వారు చిన్న బాలుడు కదా. ఇది కూడా ఎంత పెద్ద తప్పు. ఈ ఒక్క తప్పు కారణంగా ఎంత తేడా వచ్చేస్తుంది! పరమాత్మ సర్వవ్యాపి కాదు. అందుకే వారిని సర్వుల సద్గతిదాత అని అంటారు. వారు దుర్గతిని కూడా పొందుతారు? పరమాత్మ ఎప్పుడైనా దుర్గతి పాలౌతారా? ఇవన్నీ విచార సాగర మథనము చేయవలసిన విషయాలు. సమయాన్ని వ్యర్థము చేయడం  కాదు. మనుష్యులు మాకు ఫుర్సత్(తీరిక) లేదని అంటారు. వచ్చి కోర్సు తీసుకో మంటే ఫుర్సత్ లేదని చెప్తారు. రెండు రోజులు వస్తే, నాలుగు రోజులు రారు.... చదువు కోకుంటే ఈ లక్ష్మీనారాయణులుగా ఎలా అవ్వగలరు? మాయ పోరు చాలా ఉంది. బాబా అర్థం చేయిస్తున్నారు - ఏ క్షణము, ఏ నిమిషము పాస్ అవుతాయో అవి దున్నట్లుగానే రిపీట్ అవుతాయి. లెక్కలేనన్నిసార్లు రిపీట్ అవుతూ ఉంటాయి. ఇప్పుడు తండ్రి ద్వారా వింటున్నారు. బాబా జనన-మరణాలలోకి రారు. పూర్తి జనన-మరణాల చక్రములో ఎవరు రారు, ఎవరు వస్తారు? అని చూసుకోండి. రానివారెవరు? కేవలం ఒక్క తండ్రి మాత్రమే జనన-మరణ చక్రములోకి రారు. మిగిలిన వారంతా వస్తారు. అందుకే చిత్రాన్ని కూడా చూపించారు. బ్రహ్మా-విష్ణువులు ఇద్దరూ జనన-మరణాలలోకి  వస్తారు. బ్రహ్మా నుండి విష్ణువు, విష్ణువు నుండి బ్రహ్మా పాత్రలోకి వస్తూ పోతూ ఉంటారు. ఇది అంత్యము కాదు.

ఈ చిత్రాన్ని అందరూ వచ్చి చూసి అర్థము చేసుకుంటారు. ఇది చాలా సహజంగాఅర్థము చేసుకునే విషయము. హమ్ సో (మనమే) బ్రాహ్మణలం సో క్షత్రియులు, సో వైశ్యులు, సో శూద్రులుగా అవుతామని బుద్ధిలో ఉండాలి. మళ్ళీ తండ్రి రాగానే బ్రాహ్మణులుగా అవుతాము. ఈ విషయాలు గుర్తు చేసుకున్నా స్వదర్శన చక్రధారులుగా అవుతారు. చాలామందికి జ్ఞాపకముండదు. బ్రాహ్మణులైన మీరే స్వదర్శన చక్రధారులుగా అవుతారు. దేవతలు స్వదర్శన చక్రధారులుగా అవ్వరు. వారు ఈ చక్రము ఎలా తిరుగుతూ ఉందో తెలుసుకున్నందునే ఈ దేవతలుగా అయ్యారు. వాస్తవానికి ఏ మనుష్యులూ స్వదర్శన చక్రధారులని పిలిపించుకునేందుకు అర్హులు కాదు. ఇది మనుష్యుల సృష్టి. ఈ మృత్యు లోకమే వేరు. ఎలాగైతే భారతీయుల ఆచారాలు, అలవాట్లు వేరుగా ఉన్నాయో అలా అందరివి వేరు - వేరుగా ఉంటాయి. దేవతల ఆచారాలు - అలవాట్లు వేరు,మృత్యులోకము లోని మనుష్యుల అలవాట్లు, ఆచారాలు వేరు. ఇరువురికి రాత్రికి, పగులుకు ఉన్నంత వ్యత్యాసముంటుంది. అందుకే మేము పతితులము అని అందరూ ఓ భగవంతుడా! పతిత ప్రపంచంలో ఉన్న మా అందరినీ పావనంగా చేయమని వేడుకుంటారు. ఇప్పటికి 5 వేల సంవత్సరాల క్రితము పావన ప్రపంచముండేదని, దానిని సత్యయుగమని అంటారని



ఇప్పుడు మీ బుద్ధిలో ఉంది. త్రేతా యుగాన్ని  అలా అనరు. సత్యయుగము ఫస్ట్ క్లాస్, త్రేతాయుగము సెకెండ్ క్లాస్ అని తండ్రి అర్థం చేయించారు. కావున ఒక్కొక్క విషయాన్ని బాగా ధారణ చేయాలి. ఎవరైనా వచ్చి వింటే ఆశ్చర్యపడాలి.కొంతమందివిని ఆశ్చర్యపడ్తారు. కాని వారికి పురుషార్థము చేసేందుకు తీరిక ఉండదు. ఇక్కడ మీరు చెప్పే ఈ మాటలు వింటారు - “ పవిత్రంగా తప్పకుండా ఉండాలి, మనుష్యులను పతితంగా చేసేది కామ వికారమే, దీనిని జయిస్తే మీరు జగత్‌జీతులుగా అవుతారు, కామ వికారాన్ని జయించి జగత్‌జీతులుగా అవ్వండి ” అని తండ్రి చెప్పారు. కాని మనుష్యులు మనసును జయించి

జగత్‌జీతులుగా అవ్వండి, మనసును వశము చేసుకోండి అని అంటారు. శరీరము లేనప్పుడే మనసు అమనస్కంగా తయారవుతుంది. పోతే ఎప్పుడూ మనసు అమనస్కంగా అవ్వనే అవ్వదు. దేహము లభించింది కర్మలు చేసేందుకే. అలాంటప్పుడు కర్మాతీత అవస్థలో ఎలా ఉంటారు? కర్మాతీత అవస్థ అని శవాలను అంటారు. బ్రతికి ఉండే శవాలు అనగా శరీరము నుండి భిన్నంగా ఉండడం. ఇప్పుడు తండ్రి మీకు కూడా శరీరము నుండి భిన్నమయ్యే చదువును చదివిస్తున్నారు. శరీరము వేరే, ఆత్మ వేరే. ఆత్మ పరంధామనివాసి. ఆత్మ శరీరములోకి వచ్చినప్పుడు మనిషి అని పిలవబడ్తాడు. శరీరము లభించింది కర్మలు చేసేందుకే. ఒక శరీరము పోతే కర్మలు చేసేందుకు ఆత్మ మరో శరీరాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. కర్మలు చేయనవసరం లేనప్పుడు శాంతిగా ఉంటారు. మూలవతనంలో కర్మలు ఉండవు. ఇక్కడ సృష్టి చక్రము తిరుగుతూ ఉంటుంది. తండ్రిని, సృష్టి చక్రాన్ని తెలుసుకోవాలి. దీనినే జ్ఞానమని అంటారు. ఈ కనులు పతితంగా ఉన్నంతవరకు వాటికి పవిత్రమైన వస్తువు కనిపించదు. అందుకు జ్ఞాన మూడవ నేత్రము కావాలి. మీరు కర్మాతీత అవస్థను పొందినప్పుడు అనగా దేవతలుగా అయినప్పుడు ఈ స్థూల కనులతో దేవతలను చూస్తూ ఉంటారు. పోతే ఇప్పుడు ఈ కనులతో కృష్ణుని చూడలేరు. సాక్షాత్కారము చేసుకున్నా దాని ద్వారా ఏమీ ప్రాప్తించదు. అల్పకాలపు సంతోషముంటుంది. కోరిక తీరుతుంది. ఈ డ్రామాలో సాక్షాత్కారము కూడా రచింపబడి ఉంది. దీని వలన ఎలాంటి ప్రాప్తి జరగదు. మంచిది.

మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:

1. నేను శరీరము నుండి భిన్నమైన ఆత్మను. జీవించి ఉండి ఈ శరీరంలో ఉంటున్నా శవము వలె ఉండు స్థితిని అభ్యాసము చేసి కర్మాతీత స్థితిని తయారు చేసుకోవాలి.

2 సర్వీసుకు ఋజువునివ్వాలి. దేహాభిమానాన్ని వదిలి తమ సత్య సత్యమైన సమాచారాన్ని బాబాకు ఇవ్వాలి. గౌరవపూర్వకంగా ఉత్తీర్ణులయ్యేందుకు పురుషార్థము చేయాలి.

వరదానము :- " సర్వ ఖాతాలు మరియు సంబంధాలు ఒక్క తండ్రితో ఉంచే డబల్‌లైట్ ఫరిస్తా భవ."

డబల్‌లైట్ ఫరిస్తాలుగా అయ్యేందుకు దేహభావం నుండి కూడా అతీతంగా ఉండండి ఎందుకంటే దేహ భావమంటే మట్టి. దీని బరువున్నా అది భారమే అవుతుంది. ఫరిస్తా అనగా మీ దేహంతో కూడా సంబంధముండరాదు. తండ్రి ఇచ్చిన దేహాన్ని కూడా

తండ్రికి ఇచ్చేశారు. మీ వస్తువును ఇతరులకు ఇచ్చేస్తే దానితో మీ సంబంధము సమాప్తమవుతుంది. అన్ని లెక్కాచారాలు, అన్ని ఇచ్చి-పుచ్చుకోవడాలు తండ్రితోనే. మిగిలిన అన్ని వెనుకటి ఖాతాలు, సంబంధాలు సమాప్తం - ఇటువంటి సంపూర్ణ బికారులే డబల్‌లైట్ ఫరిస్తాలు.

స్లోగన్ :- మీ విశేషతలను ప్రయోగంలోకి తీసుకొస్తే ప్రతి అడుగులో ప్రగతిని అనుభవం చేస్తారు. "

-: ఓంశాంతి :-

## 18 నవరి నిమిత్తముగా బ్రహ్మా బాబా యొక్క 18 అడుగులు

### 9. లవ్ లీన స్థితి (నిమగ్న మై ఉన్న స్థితి) యొక్క అనుభవము ద్వారా సాక్షాత్కార మూర్తి:

యజ్ఞము ఆదిలో ఇంటిలో ఉండగానే బ్రహ్మా రూపము సాక్షా త్కారము జరిగింది కదా. ప్రాక్టికల్ గా మాతో ఎవరో మాట్లడుతున్నారు, సైగ చేస్తున్నారు అని అందరికి అనుభవము జరిగింది. అదేవిదముగా అంతిమములో కుడా నిమిత్త ఆత్మల ద్వారా ఈ అనుభవము జరుగుతుంది. దీనికోసము బ్రహ్మా బాబా సమానముగా ఒక్కరి ప్రేమలో నిమగ్నమై ఉండండి. ఈ లవ్ లీన స్థితి సాక్షాత్కార మూర్తిగా చేస్తుంది. బుద్దిలో ఎలాంటి బరువు ఉండవద్దు. దినచర్య బాబా సమానముగా ఉండాలి. అప్పుడే ఆది నో అంతిమము యొక్క దృశ్యములను అనుభవము చేయగలరు